మిస్టరీ :

# కాళ్లు - వానకాళ్లు

రచన : కవికొండల వేంకటరావు

అది ప్రేమకాదు. పేగుకాదు. ఆ లక్షణాన్ని ఏ మనడానికి నాకు లోకంలోని ఏ భాషలోని ఏ పేరూ తట్టడంలేదు. దిక్కులేని పక్షులా? కారు. ఏదో పనిచేసుకు బ్రదికేవాళ్లే. పసి పిల్ల కాయలు పదునాలుగు పదుమూడేండ్ల మగ కుఱ్ఱలు. రైలుస్టేషన్ ప్లాట్‌ఫారమ్‌మీద ఆలా ఒకళ్ళ కాళ్ళల్లోకి ఒకళ్ళకాళ్ళు మెత్తలు మెత్త లుగా పడేసుకుని వొళ్లెఱుగని నిద్రపోతూ వున్నారు. తెల్లావిపోయినా గాటమైన నిద్ర పోతున్నారు. మహారాజుకైనా అలాంటి నిదర పట్టి వుండదు ఒకప్పుడూను. ఊపిరి తప్ప వేరే చలనం ఆ పాపల్లో లేదు.

చటాల్న ఎవడో పరాయివాడు, అల్లరిబాజా ప్రాయపువాడు, బాగా మెలకువగొన్నవాడు, ఏం చేశాడూ? ఒక అగ్గిపుల్ల వెలిగించి ఆ వెలు గుతూ వెలుగుతూ వున్న అగ్గిపుల్లను ఆ నిద రోతూ వున్న కొండికల్లోని వొక్కని దండ కంటించాడు. వెంటనే మెత్తలువడి కలతలెఱు గని ఆ చియితకల కాళ్లు—నాలుగో ఎనిమిదో—ఏలికపాముల్లా/చలనంగొని చైతన్యం చూపిస్తూ, నాలుగునోళ్లా 'బాబోయ' అని అఱిచాయి.

వీడు. ఈ అగ్గిపుల్ల విత్తినవాడు "ఓరి! వెధ వలు! ఒకడి దండకంటిస్తే అందఱూ 'బాబో!' అని అఱిచారే! ఇదెక్కడి కట్టు వీళ్ళది!" అని ఆశ్చర్యంగా చెంతనున్న అరవ అయ్యర్‌తో విడ్డూరంగా విన్నవించేడు.

అరవ అయ్యర్ "అడ! అడ! ఆ వెధవల్ని లేపావు?" అన్నాడు. "లేపాను, లేపితే ఏం?" అన్నాడు ఆ లాతివాడు. అరవ అయ్యర్ "లేచారా?" అని అడిగాడు. లాతివాడు. తిరిగిచూచేలో ఆ కూలి కుర్రవాండ్రు నలుగురూ తిరిగి కాళ్ళు నిశ్చలంగా అన్యోన్యం మెత్తలు వేసికొని నిద్రపోతూ వున్నారు.

అరవ అయ్యర్ "స్లీపంటర్సుమీద పడ్డా ఆ వెధవలలా స్లీప్ చేస్తూనేవుంటారు." అన్నాడు. లాతివాడు "వాళ్ళూ నిదరపోతూ వున్నారని కాదు నా నివ్వెరపాటు. తొలుత కడుపులో కాళ్ళుపెట్టుకు పడుకొన్న వాళ్ళకాళ్లు ఈలా సాగి ఒకళ్ళకాళ్ళతో ఒకళ్ళకాళ్ళు ఏలా మెత్తలు పడ్డాయి? అందుకు శక్తి ఏలా వచ్చింది ఈ దరిద్రులుకి" అని ప్రశ్నించాడు లాతివాడు.

అరవ అయ్యర్ "వానకాళ్లకు శక్తి ఏలా వచ్చింది? ఒక దానితో ఒకటి మెత్తపడుతూ భూమిమీద పడ్డానికే?" అన్నాడు. ఆ మాట విని ఒక భాగ్యవంతుడు "కాళ్లు! వానకాళ్లు!" అని అనుకొంటూ, జెంటిల్ మెన్సు వెయిటింగు రూములోంచి యివతలకు వచ్చి, ఆ యింకా నిదురపోతూవున్న నలుగురు నాముల్ని మొఱగా ల్లోకంతా చూస్తూ "వీళ్ళకాళ్ళకు మొగాలు న్నాయి. అయ్యర్—వానకాళ్లకు?" అన్నాడు, అంటూ ఆకాశంవంక చూచే ఈశ్వరార్ప ణంగా, ఒక్కొక్కని ముఖమ్మీద బొట్టెట్టినట్టు ఒక్కొక్క పావులాకాసు, తెల్లని వెండి పావులాకాసు అద్దాడు తన పర్సులోంచి పైకి తీసి.

నలుగురూ ఆ పావులా కాసుల్ని ఆలా నొసల్లే నంటుకొన్న వాటిని తుడిచివైచుకొని, ఇంకా నిదరలోనే మునిగిపోయి, మూకీ భావంలోనే కనిపించారు. ఏకీభావంలోనే పాడకట్టారు.

వాళ్ళకు చేతులున్నాయి! అంటూ, లాతి వాడు, క్రిందపడ్డ పావులాకాసిల్ని తీసి వాళ్ల చేతుల్లో పెట్టాడు.

లేచుసరికి మాణవకులివి, పూరా మానవ శరీర కిశోరాలు! కాళ్ళు! చేతులు! మొగాలు! నోరలు! ప్రేమ! పేగు! పోతువెఱుగని పెన కువ! వానకాళ్ళు!